Regd. No. H. NL. 18 | 12 పేజీలు 75 పైసలు | 4-6-1982 శుక్రవారం



ప్రఖ్యాతిగాంచిన
అన్ని మిల్లుల
చీరెలు
షర్టింగులు
|
మోడరన్ స్టోర్సు
ట్రంకురోడ్ - నెల్లూరు.


# జమీన్ రైతు


స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 53 | సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 22



Grams : XEROX
జెరాక్స్ (ఫోటోస్టాట్)
ఫోటో ప్రింటింగ్ సర్వీస్
దస్తావేజులు, మార్కుల జాబితాలు
ప్రాంసరీనోట్లు, లై సెన్సులు, ప్లానులు,
రేడియో డయాగ్రాములకు కాపీలు
తీసియివ్వబడును.
Rtn. డి. సి. హరిదాసు,
రాధా థియేటర్ దగ్గర - నెల్లూరు
Phone : 3649


# కష్టాధ్యాయంలో ముఖ్యమంత్రి!

రాష్ట్ర కాంగ్రెసు (ఐ) రాజకీయాలు రసకందాయంలో పడుతున్నాయి. అటు ముఖ్యమంత్రి భవనం వెంకట్రామ్, ఇటు పిసిసి అధ్యక్షుడు వీరూ ఇద్దరూ కష్టాధ్యాయంలో ప్రవేశించారు. జిల్లా కాంగ్రెసు కమిటీల పునర్నిర్మాణంలో ముఖ్యమంత్రి వెంకట్రామ్, పి.సి.సి. అధ్యక్షుడు దాను వరుసగా సమాలోచనలు జరిపి, రూపొందించిన సంగ్రహ జాబితాలు బుట్టదాఖలకు వెళ్ళాయి. వాటి స్థానంలో ఒక ఉన్నతాధికార సంఘం వెలుగులోకి వచ్చింది.

### హైదరాబాదు లేఖ

పిసిసి కాంగ్రెసు (ఐ) అధిష్టానవర్గం ముఖ్యమంత్రి గద్దినట్లు చెప్పింది మే నెలాఖరుకు కొత్త జిల్లా కాంగ్రెసు కమిటీలు ఏర్పడతాయని అంతా ఎదురు చూశారు. నెలాఖరుకు జాబితాలు ప్రకటిస్తామని ఎ.ఐ.సి.సి. ప్రధానకార్యదర్శి కరుణాకర్ మాట ఇచ్చారు. దానికి అకె పెట్టారు. చివరకు జరిగిందేమిటి?

దాను తప్ప ఈ కమిటీలోని మిగతా 8 మంది సభ్యులుకూడా మంత్రులే. ఢిల్లీ ప్రయాణంలో ఉన్న ముఖ్యమంత్రి, అటువంటి అవకాశం ఎదురవుతుందని ఊహించలేదు. దాను, తాను కలిసిచేసిన సంకలనాలకు ఈగతి పడుతుందని, పాపం, ముఖ్యమంత్రి ఊహించలేదు. అధిష్టానవర్గం తనమాట వింటుందన్న అతని ఆశ ఆవిరైపోయింది. అయన జాగా రెండు రోజుల పెట్టుకున్న ఢిల్లీ ప్రయాణాన్ని రద్దుచేసుకున్నారు. ఢిల్లీ వెళదామన్న నిరాశా ధోరణిలో ఆయన పడిపోయారు.

కొందరు మంత్రులను తొలగించడం మరికొందరు సీనియర్ మంత్రుల శాఖలు మార్పుచేసి ప్రాముఖ్యతను తగ్గించడం వంటి ఆలోచనలు చేస్తున్న సమయంలో ఇటువంటి పరిణామం సంభవించడం దానితోపాటు వెంకట్రామ్‌కు కూడా షాక్‌గా తగిలింది. దానిపై కక్షసాధించడానికి ఆయన ప్రాతిపదికగా చేసిన ప్రయత్నం అందుకు కారణం అయివుండవచ్చు. వెంకట్రామ్‌కు కూడా అది దెబ్బే. అసలు ఇటువంటి చర్య తీసుకుంటున్నట్టు వీరిరువురికీ అధిష్టానవర్గం సూచనగా కూడా చెప్పలేదు. అదే విచిత్రం. అధిష్టానవర్గం ఆ నిర్ణయం తీసుకొనే సమయంలో ఉపముఖ్యమంత్రి శ్రీ జగన్నాథరావు, రెవిన్యూమంత్రి శ్రీ ఎల్. జనార్దనరెడ్డి ఢిల్లీలో ఉన్నారు. ఆర్థికమంత్రి శ్రీ కోన ప్రభాకరరావు, సహకారశాఖ మంత్రి శ్రీ ఎల్. అమరనాథరెడ్డి జిల్లాల పర్యటనలో వున్నారు.

దాను పక్షపాత ధోరణిలో వ్యవహారం చేస్తున్నారని, ఆయన సమర్పించిన


—కొరవ 7వ పేజీలో


## :: జి.కాం. జాబితాల్లో ముఖ్యమంత్రికి ఎదురుదెబ్బ! :: పి. వి. వర్గానిది మరొకసారి పైచేయి అయింది! :: పి. వి, శివశంకర్ వర్గాల మధ్య భవనం ఊయెల! :: వెంగళరావు కోర్కె అధిష్టానవర్గం తీర్చకపోవచ్చు; ఆయన కాంగ్రెస్ ఐ లో చేరకపోవచ్చు!


ఫోన్ : 5045

# సింధూర నర్సింగ్ హోమ్

24/1600 కాంతినగర్ (కస్తూరిదేవి విద్యాలయం ప్రక్కన)

నెల్లూరు - 3

## ప్రారంభోత్సవం 11-6-82 తేది ఉదయం

THE HEART CLINIC
&
CONSULTATION

-డా॥ జి. రామచంద్రారెడ్డి ఎం. డి.

24 Hrs. ECG SERVICE
CARDIAC DEFIBRILLATOR CUM MONITOR
TEMPORARY PACEMAKER
PERITONIAL DIALYSIS

With best wishes :— RAGHURAMI REDDY, SUBBAREDDY, GOPALAREDDY.

అన్నింటికీ మూలాన్ని శత్రువులను పట్టిచెప్తున్నారు గాని. పాశ్చాత్య దేశాల్లో ముష్టియుద్ధం ఎదురెదురుగా తీకొనడమే.

## పదేళ్లుగా పట్టువీడక శిక్షణనిస్తున్న కరాటే వీరుడు మహబూబ్ ఖాన్

ఆనాటి యుద్ధకళలన్నీ శరీరశాస్త్రానికి సంబంధించినవే. అందులో ముష్టియుద్ధమూ ఒకటి. దాన్ని మరింత శాస్త్రీయంచేసి ప్రమాదకరమైన విధానాలు జతచేసి, జపనీయులు, చైనావారు సృష్టించిన యుద్ధకళలే (Martial Art) కరాటే కుంగ్ ఫూ.

బ్రూస్‌లీ ఆంగ్ల చిత్రం విడుదలైన రాకా ఈ కళలగొప్పతనం సామాన్యులకి తెలియదు; అవలబువాటిని ఫున్నాయన్న విషయంకూడా బహుకొద్దిమందికే తెలుసు. అతే, ఈ చిత్రాలేవీ విడుదలకాకముందే నెల్లూరులో చాలాకాలంనుంచి కుంగ్‌ఫూ శిక్షణాలయం నడుస్తూవుంది. కుంగ్‌ఫూ లోని 'టాయిచి' అనే యుద్ధకళను ఒక కష్టంగా సాధనచేస్తున్న పఠాన్ మహబూబ్‌ఖాన్ (29) 1972 నుంచి ఈ శిక్షణాలయం నిర్వహిస్తున్నారు.

మహబూబ్‌ఖాన్ కలెక్టరేట్ ఉద్యోగి. చిన్ననాటినుంచి ప్రైవేట్ బాక్సింగ్‌మీద అభిమానం వుండేదట. 1967 లోనే బాక్సింగ్ విద్యను క్షుణ్ణంగా నేర్చుకున్నాడు. తర్వాత కరాటేమీద కూడా మక్కువ. మద్రాసులో, స్టీవెన్ దొజో (Steven Dojo) దగ్గర కరాటే అభ్యసించాడు. అక్కడే, ఒక బౌద్ధభిక్షువు ద్వారా కుంగ్‌ఫూతో పరిచయమైంది; అప్పటినుంచి దాదాపు పదేళ్ళ నుంచి పాండిచ్చేరిలోని బౌద్ధభిక్షువు దగ్గర కుంగ్‌ఫూ నేర్చుకుంటున్నాడు.

కుంగ్‌ఫూలో టాయిచి అనే విభాగం వున్నదట. చాలా విచిత్రమైన విద్యఅది. ఇందులో రెండు విభాగాలు-ఒకటి శారీరకం, రెండు మానసికం. శారీరకంగా



కరాటే భంగిమలలోనే, శిక్షణ ఇస్తారు. మానసికంగా ధ్యానం (Meditation) యోగ (Yoga) ఏకాగ్రత (Concentration) వుంటాయి. ధ్యానంద్వారా మనసును నిశ్చలంచేసి, ఆలోచనా రహితంగా, శూన్యస్థితిలో వుండాలట; తర్వాత ఏకాగ్రత - దానితర్వాత యోగాధ్యానం: వీటన్నింటివల్ల ఈ విద్యనేర్చినవ్యక్తి తనమీదే ప్రతిపనిని చేసుకుంటున్నట్లుగాక, ఏదో అదృశ్యశక్తి (Spirit) చేయిస్తున్నట్లు, తాను నిమిత్తమాత్రుడైనట్లు భావన కల్గుతుంది.

ఈ విద్యలో దాదాపు విచిత్రంగా

గోరంత దీపం

వుంటుంది. శరీరంలోని అరు భాగాలనుంచి దాడిచేయాలనే సంకల్పం, అవేగం

-కొరవ 8 వ పేజీలో

# ప్రపంచ రాజకీయాలు జూదంగా తయారవుతున్నాయి!

మనము-అమెరికా, మనము రష్యా-ఈ సంబంధాలపై తర్జనభర్జనలు కొత్తవి కావు. ఐతే ఇటీవల మనం ఇటు వాషింగ్టన్‌కూ, అటు మాస్కోకూ మనప్రధాని ప్రయాణాలు ఒక్కసారి వాయిదా పడడంతో 'దీనిభావమేమి తిర్రీ' అని దేశం, లోకం విస్తుపోయింది.

లోలోపల, ఎంతైనా వీరు బూర్జువాలండీ అని రష్యన్లు భావిస్తున్నారనీ, ఎట్లాఐనా కిరిమొగ్గు రష్యావైపుకే అని అమెరికన్లు భావిస్తున్నారనీ గుర్తించి, యిద్దరికీ దూరంగా (equidistant position లో) వుందామని అనుకున్నామా?

దేశంలోని మార్క్సిస్టులమీద కోపం రష్యామీదకు మళ్ళించడంకూడా జరిగింది. ఏం పనిపాలన మార్క్సిస్టులది?-హత్యలే గదా-ఎవరివారిని బలికనియ్యాగా-ఇందులో ఆశ్చర్యమేమున్నది? - వారు

* * చుండి జగన్నాథం * *

పాలించే ఏదేశాలలోనైనా స్వేచ్ఛవున్నదా. ఇతరులను సహిస్తారా?-అని మన ప్రధానమంత్రి ఒకవిసురు విసిరింది. ఇవివరకెన్నడూ ఈమాట అనలేదు.

ఐతే మనరాంభవ్యం రష్యాతో శాశ్వతంగా! మీరు మీవారే మాదారి మాదే కాని మా విరోధులకు మీరు ఏరో ధులై మాకు విహితంగా వున్నారు - కానీయండి. సాగినన్నాళ్ళు సాగుతుంది-ఇదీ రష్యాతో మనసంబంధపు సారాంశం.

అది ముఖ్యం. కాని, ఇంకో మర్మం కూడా వున్నది. మనదేశంవంటి దేశాలపైనా, మధ్యతరగతిపై రష్యా విప్లవ ప్రభావం, సోవియట్ సోషలిస్టు నిర్మాణ ప్రభావం బాగావున్నది [illegible] పరిపాలకులందరూ- ఏ పార్టీవారైనా ఎరుగుదురు. ఇదికాకా మనం రష్యావైపుకు నురలడానికి ఒక కారణం కావచ్చును.

ఇక అమెరికాఅంటారా? మొట్టమొదట

—కొరవ 8 పేజీలో


DIESEL JEEP FOR SALE

డీజలు జీపు అమ్మకము

మెటాడర్ ఇంజను బిగించియున్న లాంగ్ చేసిస్ జీపు మంచి కండిషనులో వున్నది అమ్మబడును.

- వివరాలకు -

ఏ. సుధాకర రెడ్డి,
శ్రీ వెంకటేశ్వర గ్యారేజి,
మద్రాసుబస్టాండు ఎదురుగా - నెల్లూరు.



శ్రీ కస్తూరిదేవి (ఇంగ్లీషుమీడియం) ఎలిమెంటరీ స్కూల్
దర్గామిట్ట, నెల్లూరు - 3.

మీ పిల్లలకు నవీనపద్ధతిలో ప్రత్యేక శిక్షణ
ఒకటి నుండి మూడవ తరగతి వరకు
శ్రీ కస్తూరిదేవి బాలికోన్నత పాఠశాల వసతి గృహమందు తరగతులు నిర్వహించబడును.
కొద్దిసీట్లుమాత్రమే - త్వరపడండి!
వివరములకు సెక్రటరీగారిని సంప్రదించండి.

సెక్రటరి
శ్రీ కస్తూరిదేవి బాలికోన్నత పాఠశాల
నెల్లూరు - 3.




## సినీలోకంలో మంత్రులు- మంత్రాలకు చింతకాయలు రాల్తాయా?

హైదరాబాద్‌నుంచి ఏ మంత్రివచ్చినా, మద్రాసులోని సినిమా నిర్మాతలు ఆయనకు కేసిఆహ్వానించివ్వటం హైదరాబాద్‌లో ఫిలిం పరిశ్రమ్యాభివృద్ధికి ఏంచేయాలో నివేదించటం పరిపాటయిపోయింది.

ముందటిసారి ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకటరామ్ వచ్చినప్పుడు తెలుగు ఫిలిం నిర్మాతల మండలివారు ఒక నివేదిక యిచ్చారు. మే 29 తేదీన ఉపముఖ్యమంత్రి శ్రీ జగన్నాధరావు మద్రాసు వచ్చిన సందర్భంగా మళ్ళీ నిర్మాతల మండలివారు యధాప్రకారం టీ పార్టీ యిచ్చి ముఖ్యమంత్రికి ఏమర్పించిన నివేదికనే ఈయనకూ యిచ్చారు. ముఖ్యమంత్రి వలెనే ఉపముఖ్యమంత్రి కూడా "చూస్తాం చేస్తాం" అన్నారు.

o o o

రాష్ట్రసాంస్కృతిక శాఖమంత్రి శ్రీ రామకృష్ణరాజు మద్రాసువచ్చిన సందర్భంగా కూచిపూడిఆర్ట్‌అకాడమీలో వెంపటి చిననత్యం సభనుఏర్పాటుచేశారు. యధావిధిగా తనవంతు ఎదుర్కొంటున్న

—తరువ 11 పేజీలో

# నాయికలకు కరువులేదు- కాని అలనాటి స్థాయి ఏదీ?

గతంలో సావిత్రి, జానకి, కృష్ణకుమారి, సరోజాదేవి, జానకి, దేవిక, వాణిశ్రీ లాంటి స్థాయి ఉన్న హీరోయిన్స్ ఉండేవారు. ఒక్కొక్కరు ఒక్కొక్క పద్ధతిలో ప్రతిభకనపర్చారు. అందరూ అనాటి ప్రముఖ హీరోలసరసన నాయికలుగా నటించినవారే!

కాని ఈనాడు అట్లాంటి స్టేచర్ ఉన్న

కొలను బ్రహ్మానందరావు

అర్టిస్టులేరీ? అని నిరాశ కలుగుతుంది. ఈనాడు జయసుధ జయప్రద, శ్రీదేవి డిమాండ్‌లో ఉన్నారు. ఎట్లాంటి పాత్రనైనా సావిత్రి, వాణిశ్రీ స్థాయిలో నటించగల తారగా జయసుధమాత్రమేమిగిలింది. జయప్రద శ్రీదేవి గ్లామర్ తారలుగానే ఉండిపోయారు. 'కార్తీకదీపం' చిత్రంలో శ్రీదేవి బరువైన పాత్రను ధరించినా,

—తరువ 11 వ పేజీలో

## ప్రశ్నలు- జవాబులు

సోమా వెంకటసుబ్బయ్య
మాముడూరు

నటన నేర్చుకొనేందుకు మద్రాసులో సంస్థ ఏదైనా వుందా?

• మద్రాస్ ఫిలిం ఇన్‌స్టిట్యూట్, పాలిటెక్నిక్ కేంపస్, మద్రాసు-20కి రాయండి

డి. శ్రీనివాసచౌదరి ఉప్పలూరు

వేగంటలలో నటించిన ముచ్చెర్ల అరుణ, సీతాకోకచిలుకలో కూడా నటించిందా?

• ఇద్దరూ ఒక్కరే.

డి. సుధాకర్ దేపూరు

నటి మంజుల తెరమరుగెందుకైంది?

—తరువ 11వ పేజీలో

## శెబాష్ చిరంజీవి!

తక్కువకాలంలో తెలుగు సినిమా రంగంలో విజేనటుడయ్యాడు చిరంజీవి. వెల్లూరీయుడైన చిరంజీవిలో ప్రతిభ ఉంది. తెలుగుచిత్రాల్లో కథానాయకుని పాత్రలు కొత్తరూపు దిద్దికోవటంతో చిరంజీవికి సుస్థిరమైన అవకాశంవచ్చింది. ఇదివరకటివలె అందం, గ్లామర్ అవసరం లేకుండా, 'గో లక్కీ' పాత్రలు మన చిత్రాల్లో చోటుచేసుకోవటంతో చిరంజీవి అదృష్టంపండింది. ఫిలిం ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ పొందిన చిరంజీవి నటనలో సౌలభ్యం ఉంది. చక్కని డ్యాన్సర్‌కూడా కావటంవల్ల 'ఫ్రీ మూవ్‌మెంట్స్' ఉన్నాయి అతనిలో.

వీటన్నికితోడు అతను నటించిన చిత్రాలన్నీ బాక్సాఫీసు దగ్గర విజయాన్ని పొందుతున్నాయి. శెబాష్‌చిరంజీవి!

# అతుకుల బొంత కథ అధ్వాన్నపు దర్శకత్వం

న్యాయవృత్తిలో నిజాయితీకి, నిర్భీతికి పేరొందిన న్యాయవాది ఆర్. కె. చౌదరి అర్హతకు అదృష్టం జతకావడంతో అతను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అవుతాడు. ఈపదవికోసమేదొట్లువేస్తుండిన పాటి న్యాయవాది కైలాసానికి యిది తీవ్ర మనస్తాపం కలిగిస్తుంది. పైపెచ్చు చౌదరి తీర్పువల్ల ఒక వ్యగ్గర్లముఠా నాయకుడు చౌదరిమీద కత్తిగడ్తాడు. వీరిద్దరు చాలనట్లు రాము అనే యువకుడుకూడా వీరితో కలుస్తాడు. రాము చౌదరి కొడుకే. కాలేజిదశలో చౌదరి ప్రియురాలుగావుండి అర్థాంగికాలేకపోయిన శారద కుమారుడు. ఆమె ఒకహత్యానేరంలో జైలుకుపోతుంది. తనతల్లి పడిన అగచాట్లకు చౌదరే కారణమనే అపోహతో రాము, చౌదరి మీద ద్వేషం పెంచుకుంటాడు.

ఈ ముగ్గురి కుతంత్రాలవల్ల చౌదరి మూగకూతురు కాపురం కూలిపోతుంది; కొడుకు జైలుపాలౌతాడు. చివరకు అపోహలన్నీ తొలగిపోయి, రాము, చౌదరి ఒకటై స్మగ్లర్ల ఆటకట్టిస్తారు. తర్వాత అంతా క్షేమం, శుభం!

కథ ఎంత గందరగోళంగా, అయోమయంగా, అతుకులబొంతగా వుందో; చిత్రీకరణ అంతకంటెఅధ్వాన్నంగావుంది. కథనలంకంలో రచయిత వైఫల్యం అడుగడుగునా కొట్టొచ్చినట్లు కన్పిస్తుంది చిత్రంలో! కథను సాఫీగా నడిపించలేక, ముందుకు కొనసాగించనూలేక అర్థంపర్థం లేని ఫ్లాష్‌బ్యాక్‌లు అనవసరమైనచోట్లల్లా పెట్టి ప్రేక్షకుల్లో గందరగోళం సృష్టించాడు. రాముపాత్ర పూర్తిగా అనవసరం.

## జస్టిస్ చౌదరి

అది లేనంతమాత్రాన కథాగమనానికి ఏ అడ్డంకిరాదు; పైపెచ్చు మరింతసాఫీగా సాగే వీలుకల్గేది. ఇదొక్కటేకాదు- ఈ చిత్రంలో ఇటువంటి అనవసరమైన పాత్రలు ఇంకావున్నాయి. అందులో మొదటిది- శ్రీదేవిపాత్ర; మరీ అలంకార ప్రాయమిది.

—తరువ 11 పేజీలో


పన్నెండేళ్ళుగా విద్యాప్రగతికి అంకితమైన సంస్థ

ఉత్తమ శిక్షణకు ఉజ్వల భవిష్యత్తుకు
నిలయమైన ఉత్తమ సంస్థ
మా
శ్రీ శారదా ఇంగ్లీషుమీడియం స్కూల్
(ప్రభుత్వముచే గుర్తింపబడిన సంస్థ)
పప్పులవీధి - నెల్లూరు. Phone: 4916

సాంస్కృతిక కార్యక్రమాల శిక్షణ
సంస్కారయుతమైన పర్యవేక్షణ
ఇవే మా కాన్వెంటుకు ఆభరణాలు

"L. K. G. నుండి VII వరకు"

అడ్మిషన్లు జరుగుచున్నవి. కొద్ది సీట్లు మాత్రమే

వివరములకు :
C. Krishnaveni,
కరస్పాండెంటు.



YUSUFF DRESSES
యూసఫ్ డ్రెస్సెస్
19, జలగం వెంగళరావు బిల్డింగ్స్
ట్రంకురోడ్డు, నెల్లూరు ఫోన్ : 4896

మావద్ద అన్నిరకములైన రెడీమేడ్ దుస్తులు గౌన్లు, మాక్సీలు, పెద్దవారికి స్కర్ట్స్ బ్లౌజు జాకెట్లు, మినీఫ్రాక్స్, స్ట్రైప్‌లాగ్, బాబాసూట్సు, పెద్దవారికి లాల్చీలు, లంగాలు, బనియన్లు, స్కూల్ యూనిఫారములు సరిక్రొత్త రకములు, అధునాతన డిజైనులలో వివిధ వయస్సుల వారికి అందుబాటులో లభించును.

హోల్‌సేల్ ధరలకుకూడా మా వద్ద లభించును.

కిట్స్ లుంగీలు, ఆయర్‌లేడీ బ్రాసియర్స్, న్యూలుక్ బ్రాసరీలు, ఫక్స్ ఒ-ఫామ్ బ్రాసరీలు మా ప్రత్యేకత-

దయచేసి ఒకసారి విచ్చేయ ప్రార్థన.




## WE ANNOUNCE

UNIQUE OPPORTUNITY FOR PEOPLE OF NELLORE

OWN YOUR OWN FLAT ON EASY INSTALMENTS

ALMOST AT THE COST OF SITE

# "RAGHAVA DELUXE APARTMENTS"

TWO BEDROOM FLAT WITH ALL MODERN AMENITIES
IN A GOOD NEIGHBOURHOOD
AND
SPECIALLY DESIGNED TO KEEP STRICT PRIVACY BETWEEN APARTMENTS



**ARCHITECTS**

M/s SRINIVASA ENTERPRISES
MADRAS

**PROMOTORS**

SRI RAGHAVA ENTERPRISES

K. VIJAYAKUMAR REDDY
MANAGING PARTNER
TEL No. 3119

**STRUCTURAL CONSULTANT**

SRI ALEX JACOB
B. E., M. TECH., MIE (AUST)
MADRAS

**ENGINEER-IN-CHARGE**

SRI T. KODANDARAMA REDDY
B. E., M. I. E.
NELLORE

**SELLING AGENTS**

## *Ashoka International Travels & Traders*

NELLORE - TEL 4258. 4507


Edited, Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press. Thipparajuvari Street, Nellore-1. (A. P.)